# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 47 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 27 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## కాషాయ పార్టీ పట్ల ప్రజల్లో విముఖత

### ప్రియాంక గాంధీ

హైదరాబాద్, మే 26 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంక గాంధీ పంజాబ్‌లోని పటియాలో పర్యటించారు. ప్రియాంక ఆదివారం పటియాలలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటం తాను గమనించానని, బీజేపీ పాలన పట్ల విసిగి వేసారిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నేతలు నిజాయితీతో పనిచేయాలని కోరుకుంటున్నారనే విషయం ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. ఇక ఎస్పీ-కాంగ్రెస్‌తో కూడిన విపక్ష ఇండియా కూటమి విజయం కోసం పాకిస్తాన్‌లో ప్రార్ధనలు చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సరిహద్దు వెలుపల నుంచి విపక్ష కూటమికి జీహాదీలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. లోక్‌సభ ..మిగతా 2లో

# ఐపీఎల్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్




### ఫైనల్లో సన్‌రైజర్స్ చిత్తు.. కోల్‌కతాకు మూడో టైటిల్

చెన్నై, మే 26 (ప్రభాత ఉదయం): ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజేతగా నిలిచింది. చెపాక్ స్టేడియం వేదికగా ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిత్తుగా ఓడించింది. స్వల్ప ఛేదనలో వెంకటేశ్ అయ్యర్(52 నాటౌట్) మెరుపు హాఫ్ సెంచరీ బాదగా 8 వికెట్లతో గెలుపొందిన కోల్‌కతా సగర్వంగా మూడో టైటిల్ ఖాతాలో వేసుకుంది. తొలుత ఆండ్రూ రస్సెల్(3/19), మిచెల్ స్టార్క్(2/4) బంతితో బెంబేలెత్తించారు. దాంతో ఐపీఎల్ ఫైనల్లోనే అత్యల్ప స్కోర్‌కు హైదరాబాద్ ఆలౌటయ్యింది. అనంతరం ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(39), వెంకటేశ్ అయ్యర్(52 నాటౌట్)లు సుడిగాలి ఇన్నింగ్స్ ఆడారు. దాంతో, ఐపీఎల్ ఫైనల్ చరిత్రలోనే లో స్కోరింగ్ నమోదైన మ్యాచ్‌లో కోల్‌కతా జయభేరి మోగించింది. గౌతం గంభీర్ కెప్టెన్సీలో 2012, 2014లో టైటిల్ గెలిచిన కోల్‌కతా ఇప్పుడు అతడు మెంటార్‌గా రాగానే చాంపియన్‌గా నిలవడం విశేషం. పదిహేడో సీజన్‌లో ఎన్నో ఉత్కంఠ పోరాటాలు.. ఆఖరి ఓవర్ థ్రిల్లర్ చూశాం. దాంతో, ఫైనల్ మ్యాచ్ అనగానే పవర్ హిట్టర్ల విధ్వంసం ఆఖరి ఓవర్ ఉత్కంఠ.. రికార్డు ఛేజింగ్ ఉంటాయనుకున్న అభిమానులకు నిరాశే మిగిలింది. చెపాక్ స్టేడియంలో కోల్‌కతా బౌలర్లు రికార్డు బ్రేకర్ సన్‌రైజర్స్ జట్టును ఓ ఆట ఆడుకున్నారు. దాంతో, హైదరాబాద్ 113 పరుగులకే కుప్పకూలింది. సన్‌రైజర్స్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని కోల్‌కతా నైట్ రైడర్స్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. రెండో ఓవర్లోనే సునీల్ నరైన్(6) వెనుదిరగడంతో, 11 వద్ద కోల్‌కతా తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన వెంకటేశ్ అయ్యర్(52 నాటౌట్) హైదరాబాద్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. భువనేశ్వర్ వేసిన మూడో ఓవర్లో వెంకటేశ్ వరుసగా 4, 6, 6 బాది ఊపు తెచ్చాడు.ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్(39) సైతం బౌండరీలతో హోరెత్తించాడు. అంతే.. ఆరు ఓవర్లకే కోల్‌కతా స్కోర్ 72కి చేరింది. ఐపీఎల్ ఫైనల్లో పవర్ ప్లేలో అత్యధిక స్కోర్ బాదిన జట్టుగా కేకేఆర్ రికార్డు సాధించింది.

# రెమాల్ సైక్లోన్ ఎఫెక్ట్

## హైదరాబాదులో పలు ప్రాంతాల్లో వర్షం

### ఈదురుగాలుల బీభత్సం.. గోడ కూలి నలుగురు మృతి

హైదరాబాద్, మే 26 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ నగరంలో ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. కీసర, ఘట్‌కేసర్ ప్రాంతాల పరిధిలో భారీ గాలుల నడుమ ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అటు సిటీ శివారు ప్రాంతమైన అబ్దుల్లాపూర్‌మెట్‌లోనూ ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట ప్రాంతాల్లో భీకరమైన గాలులు వీచాయి. హయత్‌నగర్ ప్రాంతంలో గాలికి రేకులు, గుడిసెల పైకప్పులు ఎగిరిపోయాయి. మల్కాజ్‌గిరి, తుర్కయాంజల్లో ఈదురుగాలులతో వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో పిడుగులుపడ్డాయి. అలాగే, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట పరిధిలోనూ గాలులతో కూడిన వర్షం కురిసింది. నాగోల్, మన్సూరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వానపడింది. ఇటు ఎల్‌బీనగర్, వనస్థలీపురంలో ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రెమాల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లోనూ ప్రభావం చూపుతోంది. పలు జిల్లాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కరుస్తోంది.

#### తీవ్రరూపం దాల్చనున్న రెమాల్ తుఫాను

పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో రెమాల్ తుపాను ప్రభావం కనిపించడం ప్రారంభించింది. తుపానును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై నిఘా పెట్టింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర ముఖ్య అధికారుల మధ్య చర్చ జరిగింది. తుఫానుపై కూడా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేసింది. తుఫాను దృష్ట్యా, అవసరమైన మందులు, ఇతర వస్తువులను ..మిగతా 2లో





## రేవంత్ రెడ్డిని కలిసిన బాలకృష్ణ

హైదరాబాద్, మే 26 (ప్రభాత ఉదయం): టాలీవుడ్ అగ్ర హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి బాలకృష్ణ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. ఆ తర్వాత వివిధ రకాల అంశాలప చర్చించారు. ఇక బాలకృష్ణతో పాటు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు, తదితరులు కూడా ఈ భేటీలో ఉన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మర్యాదపూర్వకంగానే సీఎం రేవంత్ రెడ్డిని బాలకృష్ణ కలిశారని చెబుతున్నప్పటికీ, బసవతారకం ఆస్పత్రి విషయంలో కలిసి ఉంటారని భావిస్తున్నారు. ..మిగతా 2లో

## పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం

### వెయ్యి కోట్ల అవినీతి ఎలా జరిగిందో ఆధారాలతో వివరించిన కేటీఆర్



హైదరాబాద్, మే 26 (ప్రభాత ఉదయం): పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పేరుతో 700 నుంచి 750 కోట్లు, మధ్యాహ్న భోజన పథకం కింద 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కొనుగోలు పేరిట మరో 300 కోట్లు.. మొత్తంగా వెయ్యి కోట్ల కుంభకోణం చేశారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. స్కాం వివరాలను వెల్లడించారు. ఈ కుంభకోణం రెండు భాగాలుగా జరిగిందని వివరించారు. ముందుగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేకరించి మిల్లర్ల దగ్గర ఉంచిన 35 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని విక్రయించేందుకు మూడు నెలల కింద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ గ్లోబల్ టెండర్ల కహానీకి తెరలేపింది. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడీకి తెరలేపి.. జనవరి 25న కమిటీ వేసింది. అదే రోజు మార్గదర్శకాలు జారీ చేసి.. టెండర్లను పిలిచింది. ఇంకా విచిత్రమేంటంటే.. ..మిగతా 2లో

### ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే

## పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ, మే 26 (ప్రభాత ఉదయం): ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే పదవీకాలాన్ని కేంద్రం నెల రోజులు పొడిగించింది. ఆయన పదవీకాలం పొడిగింపునకు కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ ఆదివారం ఆమోదం తెలిపింది. జనరల్ మనోజ్ పాండే జూన్ 30 వరకు ఆర్మీ చీఫ్‌గా కొనసాగనున్నారు. వాస్తవానికి ఆయన ఈ నెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. గతంలోనూ కేంద్రం పదవీకాలాన్ని కొనసాగించింది. ఆయన ఏప్రిల్ 30, 2022న ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. జనరల్ ఎంఎం నరవణే స్థానంలో ఆర్మీ చీఫ్‌గా నియామకమయ్యారు. అంతకు ముందు ఆయన కార్ప్స్ ఆఫ్ ఇంజినీర్స్ ఆర్మీ చీఫ్ అయిన తొలిసారి అధికారి మనోజ్ పాండే. ఇప్పటి వరకు, ఎక్కువగా పదాతిదళం, ఆర్మర్డ్ అండ్ ఆర్టిలరీ అధికారులు ఆర్మీ చీఫ్‌లుగా పని చేశారు. పాండే తూర్పు ఆర్మీ కమాండర్‌గా కూడా పని చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన సిక్కిం, ..మిగతా 2లో






## కీరవాణి స్టూడియోలో రేవంత్ రెడ్డి

### తెలంగాణ ప్రతిష్ట చాటేలా 'జయ జయహే తెలంగాణ'

హైదరాబాద్, మే 26 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ రాయదుర్గంలోని సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్టూడియోను ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ గేయంపై కవి అందెశ్రీ సంగీత దర్శకులు కీరవాణితో రేవంత్ రెడ్డి చర్చించారు. ఇటీవలే తెలంగాణ ..మిగతా 2లో

### హెచ్ఎండీఏకు తెలంగాణ

## అమరుల స్మారకం అప్పగింత



హైదరాబాద్, మే 26 (ప్రభాత ఉదయం): తెలంగాణ కోసం జరిగిన పోరాటం లో ప్రాణాలను అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్మారక కేం ద్రాన్ని ప్రభుత్వం హెచ్ఎండీఏ అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ హెచ్ఎండీఏకు ప్రత్యేకంగా లేఖ రాసింది. హుస్సేన్‌సాగర్ సమీపంలో రాష్ట్ర సచివాలయం ఎదురుగా జలదృశ్యం ఉన్న స్థలంలో సుమారు రూ.177 కోట్లతో తెలంగాణ అమరవీరుల స్మారకం కేంద్రాన్ని అత్యాధునిక నిర్మాణ శైలిలో నిర్మించింది. నిర్మాణ పనులన్నీ కేసీఆర్ ప్రభుత్వం హ యాంలోనే పూర్తయి ప్రారంభోత్సవం చేసుకున్న అమరవీరుల స్మారకం కేంద్రాన్ని హెచ్ఎండీఏకు అప్పగించడం ద్వారా పర్యాటకులకు మరింత అందుబాటులో ఉండేలా చేయనున్నారు.

# పౌర సరఫరాల శాఖలో భారీ స్కాం

మొదటి పేజీ తరువాయి...

క్వింటాలుకు రూ.2100 కు కొనుగోలు చేయానికి రైస్ మిల్లర్లు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ దాన్ని రిజెక్ట్ చేసి.. గ్లోబల్ టెండర్లు పిలిచారు. ప్రత్యేక నిబంధలు పెట్టి కేవలం నాలుగు కంపెనీలకే టెండర్లు వచ్చేటట్టు చేశారు. కేంద్రీయ బండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందూస్తాన్ కంపెనీ, నాక్‌హాఫ్ అనే నాలుగు సంస్థలు ఈ టెండర్లను దక్కించుకున్నాయి. గురుకులాల్లో కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత సరిగ్గా పనిచేయలేదని కేంద్రీయ బండార్ అనే సంస్థను 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేంద్రీయ బండార్ సంస్థ కోసం రూల్స్‌ను రిలాక్స్ చేశారు. మిల్లర్లు క్వింటాలుకు 210 చెల్లించి కొనుగోలు చేస్తామని సుముఖత వ్యక్తం చేసినప్పటికీ.. ఆ నాలుగు కంపెనీలకే టెండర్లు కట్టబెట్టారు. క్వింటాలుకు దాదాపు 200 తగ్గించి.. 1885-2007 రూపాయలకు కొనుగోలు చేసేలా ఒప్పందం చేశారు. ఈ టెండర్ మార్గదర్శకాల ప్రకారం 90 రోజుల్లో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లిఫ్ట్ చేసి.. ప్రభుత్వానికి రూ.7500 కోట్లు చెల్లించాలని నిబంధన పెట్టింది. టెండర్ గైడ్‌లైన్స్ ప్రకారం.. ఈ నాలుగు కంపెనీలు ధాన్యాన్ని లిఫ్ట్ చేయాలి.. తప్ప ఏ లావాదేవీల్లో పాల్గొనవద్దు. కానీ వీళ్లు మిల్లర్లతో నేరుగా ఆర్థికపరమైన లావాదేవీలు చేస్తూ మనీలాండరింగ్‌కు పాల్పడ్డారు. గోదాముల్లోని ధాన్యాన్ని తీసుకుపోకుండా రైస్ మిల్లర్లపై బెదిరింపులకు పాల్పడ్డారు. టెండర్లు వేసింది 1885-2007 రూపాయలకు గానీ.. క్వింటాలుకు 2230 రూపాయలు చెల్లించాల్సిందే అని రాష్ట్రంలో ఉన్న నాలుగు వేల మంది రైస్ మిల్లర్లను కాంట్రాక్ట్ సంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయి. క్వింటాలుకు రూ. 2007 కొనుగోలు చేయాలని కోట్ చేసినప్పటికీ మిల్లర్లు ఇంకో రూ.236 అదనంగా ఇవ్వాల్సిందేనని జలసౌధలో అనధికారికంగా ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. సీఎం పేషీకి ఖర్చయ్యింది.. ఢిల్లీకి పోవాలి.. ఎలక్షన్స్ ఉన్నాయి కాబట్టి క్వింటాలుకు 150 నుంచి 236 రూపాయలు అదనంగా చెల్లించి తీరాలని రైస్ మిల్లర్లను ఒత్తిడి చేశాయి. దీనికి సహకరించకపోతే విజిలెన్స్, జీఎస్టీ దాడులు జరుగుతాయని బెదిరిస్తున్నాయి. క్వింటాలుకు రూ.236 ఎక్కువగా ఇస్తే.. ధాన్యం లిఫ్ట్ చేయకపోయినా చేసినట్టు క్లియరెన్స్ ఇస్తామని బంపరాఫర్ కూడా ఇచ్చారు. అలా రైస్ మిల్లర్లపై పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకొచ్చి భారీ స్థాయిలో నగదు బదిలీ జరిగిందని సమాచారం అందింది. దాదాపు 35లక్షల మెట్రిక్ టన్నులకు 200 చొప్పున చూసుకున్నా 700 కోట్ల అదనపు డబ్బు మనీలాండరింగ్ ద్వారా మిల్లర్ల దగ్గర వసూలు చేస్తున్నారు.



కాంట్రాక్ట్ పొందిన సంస్థలు కేవలం 90 రోజుల్లో ధాన్యం లిఫ్ట్ చేయాలి.. చేయకపోతే ఏకారణంతో చేయలేదో చెప్పాలి.. 7,500 కోట్లు కట్టాలి. కానీ టెండర్ దక్కించుకున్న నాలుగు కంపెనీలు మాత్రం రైస్ మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయి. అసలు సంబంధంలేని ప్రైవేటు సంస్థలు.. ప్రభుత్వం తరఫున డబ్బులు ఎలా వసూలు చేస్తాయి? 2100కు కొంటామని మిల్లర్లు కొంటామని సుముఖత వ్యక్తం చేసినా 1800-2007 కింద బ్యాండ్ ఫిక్స్ చేసి.. ఎలిజిబిలిటీ క్రైటిరియా కింద ఎందుకు చిన్న చిన్న సంస్థలను ఎందుకు ఎగరగొట్టారో సమాధానం చెప్పాలి. మిల్లర్లకు ఇచ్చిన 90 రోజుల గడువు అయిపోయింది.. ఇప్పటికీ 20 శాతం కూడా లిఫ్ట్ చేయలేదు.. దీని వెనుక ఏం జరుగుతుంది.

డెడ్‌లైన్ అయిపోయిన తర్వాత నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి.. బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. కానీ తమకు రావాల్సిన 700 కోట్లు మొత్తం వాళ్ల చేతికి రాలేదు కాబట్టి ఈ డెడ్‌లైన్‌ను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. మిల్లర్లను బెదిరించి ఇవాళ అదనంగా డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారు. మిల్లుల్లోని ధాన్యాన్ని లిఫ్ట్ చేస్తేనే.. స్థలం ఖాళీ అవుతుంది.. అప్పుడు ప్రభుత్వానికి డబ్బులు వస్తాయి.. ఒకవేళ జరగకపోతే 150 కోట్ల వడ్డీని అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి పౌరసరఫరాల శాఖకు వస్తుంది.' అని కేటీఆర్ తెలిపారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు.. ఎంత లిఫ్ట్ చేశారో శ్వేతపత్రం ప్రచురించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన కేంద్రీయ బండార్‌పై వెంటనే బ్లాక్‌లిస్ట్ నుంచి తీసేసి టెండర్‌లో పాల్గొనేందుకు అనుమతించారో ప్రజలకు వివరంగా చెప్పాలన్నారు. ఇందులో వందల కోట్లు ముట్టిన మాట వాసస్తవమో కాదో ఎంక్వైరీ ద్వారా తేల్చాలన్నారు.

కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలనే ఉద్దేశంతో సన్న బియ్యం అందించే స్కీమ్ తీసుకొచ్చామని కేటీఆర్ తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందులో కూడా స్కామ్ చేశారని చెప్పారు. ' మధ్యాహ్న భోజన పథకానికి 2.20 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కావాలి. దీనికోసం పౌరసరఫరాల శాఖ గ్లోబల్ టెండర్ పిలిచింది. ఇందులో కూడా అవే నాలుగు కంపెనీలు పాల్గొన్నాయి. బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధర 42-45 రూపాయలు ఉంది. కానీ బహిరంగ మార్కెట్, మిల్లర్లను పక్కనబెట్టి టెండర్లు పిలిచారు. కిలోకు 15 రూపాయలు అదనంగా అంటే 57 రూపాయలతో టెండర్ ఖరారు చేశారు. 2.20 లక్షల మెట్రిక్ టన్నులకు 15 రూపాయలు అదనంగా అంటే 300 కోట్ల స్కామ్ జరిగింది. మొత్తంగా వెయ్యి, 1100 కోట్ల స్కామ్ జరిగింది. ' అని కేటీఆర్ వివరించారు.

' ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని రైతుల నుంచి పౌరసరఫరాల శాఖ కొని.. ఎఫ్‌సీఐకి అమ్ముతుంది. రైతుల నుంచి దొడ్డు, సన్న రకాల వడ్లు కొంటాం. మా ప్రభుత్వం హయాంలో కొనుగోలు చేసిన దాంట్లో 1.6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉంది. దాన్ని మిల్లింగ్ చేసి స్కూల్ డిపార్ట్‌మెంట్‌కు ఇస్తే.. కేవలం 60 వేల టన్నులు కొనాల్సి వచ్చేది. కానీ 1.6 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం ఉన్నప్పటికీ దాన్ని రూ.22.59 పైసలకు అమ్మేశారు. అలా కాకుండా ఈ ధాన్యాన్ని మిల్లర్లకు ఇచ్చి సన్న బియ్యం తీసుకోవచ్చు. తద్వారా లక్ష టన్నుల సన్న బియ్యం కేవలం రూ.35కే వచ్చేది. ఈ లక్ష టన్నులు పోనూ మిగిలిన దానికి టెండర్లు పిలుచుకోవాల్సింది. కానీ ఆ ధాన్యాన్ని అమ్మి.. సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేశారు' అని తెలిపారు.



బాసర పుణ్యక్షేత్రం ఈవో విజయరామరావుకు వీణను అందజేస్తున్న డాక్టర్ సాయిచరణ్ రెడ్డి

# బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారికి వీణ సమర్పణ

### అమ్మవారికి వీణ సమర్పించిన దాత డాక్టర్ సాయి చరణ్ రెడ్డి

బాసర, మే26(ప్రభాత ఉదయం) ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనిత రెడ్డి దంపతులు వారి కుమారుడు ఎం సాయి చరణ్ రెడ్డితో కలిసి జ్ఞాన సరస్వతి అమ్మవారికి వీణను ఆలయ ఈవో విజయ రామారావుకు ఆదివారం అందజేశారు. డాక్టర్ సాయి చరణ్ రెడ్డి వైద్య పీజీలో సీటు సాధించిన సందర్భంగా తన మొదటి ఉపకార వేతనాన్ని బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారికి అందజేస్తానని మొక్కుకున్నారు. డాక్టర్ సాయి చరణ్ రెడ్డి వైద్య పీజీలో మొదటి సంవత్సరం అభ్యసిస్తున్నారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారికి వీణ (20 వేలు విలువ), అమ్మవారికి వెండి ముఖము, ముక్కుపుడక, పాదాలు (9 వేల విలువ), 11 వేల నగదును ఆలయ ఈవో విజయ రామారావు ఆధ్వర్యంలో వీణ సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాసర పుణ్యక్షేత్రం పిఆర్వో విలాస్ రావు, పూజారులు పాల్గొన్నారు.



విజేతలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

# స్వర్గీయ చిన్న చిన్నోళ్ల జంగమ్మ జ్ఞాపకార్థంగా క్రికెట్ మ్యాచ్

### ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీపీల్ 7 టోర్నమెంట్స్..
### టోర్నమెంట్ లో విజేతగా బూర్గుల టీమ్.
### విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్,మే 26(ప్రభాత ఉదయం):రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో మే 1న ఉమ్మడి మహబూబు నగర్ జిల్లా బీపీఎల్ 7 టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది.గత 26 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. టోర్నమెంట్స్ లో బూర్గుల క్రికెట్ టీం విజేతగా నిలువగా విజేతలకు బహుమతులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు.టోర్నమెంట్ నిర్వాహకులు క్రికెట్ లోమొత్తం 54 పాల్గొనగ టోర్నమెంట్లు అన్ని రౌండ్లలో జట్లు ఉత్తమమైన ప్రదర్శన చూపి ఫైనల్ కు చేరుకున బూర్గుల తిరుమలగిరి టీం లు ఫైనల్ కీ చేరుకున్నాయి.ఫైనల్ తలపడిన ఇరుజట్లు బూర్గుల,తిరుమలగిరి ఉత్తమమైన ప్రదర్శన చూపడంతో మొదటి బహుమతి 80వేలు బూర్గుల టీం,రెండవ బహుమతి తిరుమలగిరి 40,000/-విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...క్రీడాకారులు ఎంతగానో ప్రోత్సహించి టోర్నమెంట్ నిర్వహించిన్న మాజీ సర్పంచ్ చిన్నచిన్నోళ్ల అరుణ శివకుమార్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు.క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెంపొందుతుందని,అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి,గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్,రాయికల్ శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింలు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# గణనాథుని సేవ చేయడం మహాభాగ్యం

### గణనాథునికి దాదాపు 45 తులాల వెండి చెవి తొడుగులు

షాద్ నగర్,మే26(ప్రభాత ఉదయం):శ్రీ శివమాతి గీతా మందిరం షాద్‌నగర్ ఆలయ ప్రాంగణంలో గల వినాయక దేవాలయంలో వెలసిన గణనాథునికి దాదాపు 45 తులాలతో చేయించిన వెండి చెవి తొడుగులను షాద్నగర్ పట్టణానికి చెందిన గార్లపాటి రాధిక నవీన్ కుమార్ దంపతులు ఆలయ కమిటీకి అందించారు.వాసవి క్లబ్ షాద్ నగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ నవీన్ కుమార్ దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,సభ్యులు రేటి కల్ నందీశ్వర్,కృష్ణయ్యకు కలిసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు సంతోష్ బృందం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వెండి చెవి తొడుగులను గణనాథుడికి అలంకరించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి వెంకటరమణ ప్రధాన కార్యదర్శి ఎంవీ ఎస్ సురేష్,క్లబ్ డిస్టిక్ ఆఫీసర్స్ పాలాది వెంకటరమణ,రాజేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎంసాని శ్రీనివాస్,పెండ్యాల జగదీశ్వర్,ఉప్పల శ్రీనివాస్,తాటి విజయ్ కుమార్,దేవాలయం మేనేజర్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రెమాల్ సైక్లోన్ ఎఫెక్ట్

మొదటి పేజీ తరువాయి...

నిల్వ ఉంచే కంట్రోల్ రూమ్‌ను సిద్ధం చేశారు. అలాగే, మత్స్యకారులు తురాండ్ సముద్రం నుండి తిరిగి రావాలని, మే 27 వరకు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.

జాతీయ విపత్తు ప్రతిస్పందన దళానికి చెందిన 12 బృందాలు అంటే ఎన్‌డిఆర్‌ఎఫ్‌తో పాటు, తుఫాను దృష్ట్యా సిద్ధంగా ఉండాలని ఐదు అదనపు బృందాలను కోరింది. అంతేకాకుండా, ఆర్మీ, నేవీ , కోస్ట్ గార్డ్స్ కూడా రెస్క్యూ, రిలీఫ్ టీమ్‌లతో సిద్ధంగా ఉండాలని కోరారు. ఇదిలా ఉండగా, కోల్‌కతా, పారాదీప్ ఓడరేవులలో సాధారణ హెచ్చరికలతో పాటు సలహాలు జారీ చేయబడ్డాయి. ఆదివారం-సోమవారం బెంగాల్, ఉత్తర ఒడిశాలోని కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. మే 26-27 తేదీల్లో బెంగాల్‌లోని దక్షిణ , ఉత్తర 24 పరగణాల తీరప్రాంత జిల్లాలకు ఆ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాను ఆదివారం అర్థరాత్రి బంగాళాఖాతంలోని సాగర్‌ద్వీప్, బంగ్లాదేశ్ తీరాల మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. తుపాను తీరాన్ని తాకినప్పుడు గాలి వేగం గంటకు 110 నుంచి 120 కి.మీ.గా ఉండొచ్చని సమాచారం. రెమల్ తుఫాను కారణంగా కోల్‌కతా విమానాశ్రయం నుంచి ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమాన సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సమయంలో తుఫాను దృష్ట్యా మే 26 మధ్యాహ్నం 12 గంటల నుండి మే 27 ఉదయం 9 గంటల వరకు విమాన సర్వీసులను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

### నాగర్ కర్నూల్: ఈదురుగాలుల బీభత్సం.. గోడ కూలి నలుగురు మృతి

తాడూరు మండలం ఇంద్రకల్‌లో విషాదం చోటుచేసుకుంది. అకాల వర్షం కూలీ కుటుంబాల బతుకులను చేసింది. ఈ విషాద సంఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది. ఆదివారం సాయంత్రం అకాలంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల తాకిడికి గ్రామంలో నిర్మాణంలో ఉన్న కోళ్ల షెడ్డు కూలి నలుగురు మృత్యువాత పడగా మరో ఇద్దరి కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఇంద్రకల్ గ్రామంలో కోళ్ల ఫారం నిర్మాణానికి 6 మంది కూలీలు వెళ్లారు. గోడలు కడుతుండగా ఈదురుగాలతో కూడిన వర్షం కురిసింది పని ముగించుకొని నిర్మాణంలో ఉన్న గోడ పక్కనే కూర్చున్నారు. తీవ్రమైన ఈదురుగాలులతో ఒక్కసారిగా గోడకూలి కూలీలపై పడింది. దీంతో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు అక్కడికక్కడే మృత్యువాత పడగా మరో ఇద్దరు కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్, జెర్సీని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

కూకట్‌పల్లి, మే 26 (ప్రభాత ఉదయం) ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి చేతుల మీదుగా హైదరాబాద్ హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్ ను, జెర్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, కోశాధికారి జమీల్, వైస్ ప్రెసిడెంట్స్ కృష్ణ రాజ్ పుత్, చిత్ర షెనోయ్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. శ్రీనివాస్, అరుణ్ గౌడ్, రాము మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాషాయ పార్టీ పట్ల ప్రజల్లో విముఖత

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ అంతకుముందు యూపీలోని బన్స్‌గావ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్పీ-కాంగ్రెస్ ఓటు జీహాద్‌కు పిలుపు ఇస్తున్నాయని అన్నారు. పక్కా గృహాలు పొందనున్న 3 కోట్ల మంది పేదలు, రూ. 5 లక్షల వరకూ ఉచిత చికిత్స అందుకునే వృద్ధులు, ముద్ర పథకంతో రుణాలు పొందే కోట్లాది యువత, స్వయం ఉపాధి గ్రూపులకు చెందిన 3 కోట్ల మంది మహిళలు జూన్ 4న వెల్లడయ్యే తీర్పు కోసం వేచిచూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

## ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే
# పదవీకాలం పొడిగింపు

మొదటి పేజీ తరువాయి...

అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల్లో చైనాతో ఉన్న వాస్తవ నియంత్రణ రేఖను ఈ కమాండ్ మోహరించింది. దీని ప్రధాన కార్యాలయం కోల్‌కతాలో ఉంది. లెఫ్టినెంట్ జనరల్ పాండే తూర్పు కమాండ్ అధిపతిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు అండమాన్ అండ్ నికోబార్ కమాండ్ కమాండర్ ఇన్ చీఫ్‌గా సేవలు అందించారు.

# కీరవాణి స్టూడియోలో రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిందని తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గేయంలో మార్పులు చేర్పులపై మరోసారి సమాలోచనలు చేసిన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గేయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరిలో రాష్ట్ర గేయంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. తెలంగాణ ఏర్పడక ముందు నుంచి ఈ గేయం ప్రజాదరణ పొందింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కోట్లాది మంది ఉద్యమకారుల్లో ఈ గేయం స్ఫూర్తి నింపింది. తెలంగాణలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ గీతంగా, ప్రార్థనా గీతంగా ఈ గేయాన్ని ఇప్పటికే ఆలపిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఆ గేయానికి రాష్ట్ర గేయంగా అధికారిక హోదా కల్పించారు.







# అన్ని దానాల్లోకి అన్నదానం ఎంతో గొప్పది: ధరణి మాత

శంషాబాద్, మే 26( ప్రభాత ఉదయం ) అన్ని దానాలలోకి అన్నదానం ఎంతో గొప్పదని . అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని శ్రీ ధర్మగిరి దేవాలయ ఫౌండర్ చైర్మన్ ధరణి మాత. ట్రస్ట్ శివ సాయి దత్తు పేర్కొన్నారు. శంషాబాద్ లోని శ్రీ ధర్మ సాయి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి ఆదివారము. గురువారం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భూమి మీద అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు. కడుపునిండా భోజనం పెట్టడం మహా అదృష్టంగా భావించాలని ఈ బృహత్ కార్యం లో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. అన్న ప్రసాదం స్వీకరించిన వారి నిండు మనసుతో దీవెనలు తీసుకోవాలని తెలిపారు.




# హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆరు కార్లు ఢీ


హిమాయత్ సాగర్ ఔటర్ రింగు రోడ్డు పై ఒకదానికొకటి ఢీ కొన్న కార్లు

## ధ్వంసమైన కార్లు

బుద్వేల్, మే26(ప్రభాత ఉదయం) : హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం సాయంత్రం ఆరు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి . ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోయినా కార్లు ధ్వంసం అయ్యాయి . వివరాలు ఈ విధంగా ఉన్నాయి . శంషాబాద్ నుంచి గచ్చిబౌలి మార్గంలో వెళ్తున్న ఆరు కార్లు హిమాయత్ సాగర్ వద్ద ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి . ఈ సంఘటనలో టీఎస్ 07 జి జి 5858, టీఎస్ 07హెచ్ బీ 7286 , ఏపీ 09 సిసి 8665 , టిఎస్ 09 యు ఈ 3270, టీఎస్ 12 ఈజి 3131, టిఎస్ 07 జీఎ 8798 నెంబర్ కార్లు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి . రాజేంద్రనగర్ ట్రాఫిక్ , లా అండ్ ఆర్డర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు




స్తంభించిన ట్రాఫిక్



కాటేదాన్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం

## కాటేదాన్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

బుద్వేల్, మే26(ప్రభాత ఉదయం): కాటేదాన్ లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ సాలా గ్రామ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 7వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం ప్రారంభమైనాయి. ఆరాధన, సేవా కాలము, గోష్టి, బాల భోగం , ఉత్సవారంభ స్వపనం , ఉత్సవానుజ్ఞ లాంటి పూజా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు . ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ప్రతిరోజు ఉదయం, సాయంకాలం పూజా కార్యక్రమాలు ఉంటాయని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు . ఈనెల 31వ తేదీ వరకు వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో పూజలు



## నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు

రాజేంద్రనగర్, మే 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని విద్యుత్ పీటర్ , చింతల్ మెట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు, సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ చారి తెలిపారు .

### మైలార్ దేవ్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో...

మైలార్ దేవ్ పల్లి విద్యుత్ లీడర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మొగల్స్ కాలనీ, ఎండి పల్లి, లాల్ బహదూర్ నగర్, బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ప్రగతి కాలనీ బృందావన్ కాలనీ టాటా నగర్, పల్లె చెరువు విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు పల్లె చెరువు పారిశ్రామిక వాడ, తమిళ్ బస్తి, అలీ నగర్, బండ్లగూడ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు వీకర్ సెక్షన్ కాలనీ, వినాయక నగర్, హరిజన్ బస్తి, పల్లె చెరువు, ఎం ఎం కాలనీ, రీగల్ గార్డెన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు అన్మోల్ గార్డెన్, అహమ్మద్ నగర్ పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

### కాటేదాన్ సెక్షన్ పరిధిలో...

మైలార్ దేవుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బికే పురం విద్యుత్ ఫిట్టర్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగున్నర వరకు రోషన్ కాలనీ, శర్మ కాలనీ, బికే పురం, నవశక్తి విద్యుత్ ఫీడర్ పరిధిలో అక్బర్ కాలనీ సైఫి కాలనీ జైన్ కాలనీ, ఆదిల్ ష కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని కాటేదాన్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

### హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో సోమవారం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు సన్ సిటీ, పి అండ్ టీ కాలనీ, ఏబిసిడి స్పెషల్ బ్లాక్స్, విశ్వాస్ టౌన్ ప్రాంతాలు, హిమాయత్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు పోలీసు అకాడమీ ప్రాంతం, రత్న కుమార్ వెంచర్, అప్ప టోల్గేట్ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు, దర్గా విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హిమాయత్ సాగర్ గ్రామం అప్ప ప్రధాన దారి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ పి శ్రీనివాస్ తెలిపారు.

### శాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో..

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ముచ్చింతల, శంకరాపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ కొమ్మలు తొలగించడానికి మదనపల్లి ,షాపూర్,అలీకోల్ తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

శంషాబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మధురానగర్ విద్యుత్ ఫీడర్ రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శంషాబాద్ ఆర్ బి నగర్ మిషన్ కాంపౌండ్ ,హుడా కాలనీ సంపత్ నగర్ ,కే ఎల్ సి సి, మధురానగర్, ఆదర్శనగర్, శ్రీనివాస కాలనీ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రాంతం, రాల్లగూడ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.



మణికొండలో లాండ్రీ షాపును ప్రారంభిస్తున్న బిజెపి నాయకులు రఘునందన్ రావు

## వేగంగా అభివృద్ధి చెందుతున్న జనాభాకు అనుగుణంగా సంస్థలు రావాలి

### బిజెపి నాయకులు రఘునందన్ రావు

నూతన క్లీన్ ప్లస్ లాండ్రీని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

రాజేంద్రనగర్,మే26(ప్రభాత ఉదయం) నగర శివారులో పెరుగుతున్న జనాభా కనుగొనంగా ప్రజలకు వసతులు, వ్యాపార సంస్థలు రావలసిన అవసరం ఉందని బిజెపి నాయకులు రఘునందన్ రావు అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీలోని భాగ్యలక్ష్మికాలనీ,ఓయుకాలనీలోని నూతన క్లీన్ ప్లస్ లాండ్రీ (డ్రైక్లీన్) షాపును మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి,మాజీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు.డ్రైక్లీన్ షాపు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం షాపు యజమాన్యం రఘునందన్ రావుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... యువత సొంత కాలపై నిలబడి,అభివృద్ధి చెంది ప్రయోజకులు కావాలన్నారు.అలాగే తమ కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆయన యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో డ్రైక్లీన్ యజమానులు విశాల్ కుమార్,భరత్, సందీప్,రాజు,మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప,మాజీ ఎంపీటీసీ ఎం.రాఘవరెడ్డి,కోఆప్షన్ సభ్యులు జె.సిద్ధప్ప,యువ మోర్చా నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.



రఘునందన్ రావుని సన్మానిస్తున్న లాండ్రీ షాప్ నిర్వాహకులు



హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఇటుక లోడుతో వెళ్తూ బోల్తాపడిన టాటా ఎస్ ఆటో పాక్షికంగా ధ్వంస మైన బస్సు, కారు

## ఔటర్ రింగ్ రోడ్డుపై తప్పిన పెను ప్రమాదం

బుద్వేల్, మే26(ప్రభాత ఉదయం): హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. ఆదివారం ఉదయం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఎగ్జిట్ నెంబర్-17 వద్ద ఇటుక లోడ్ తో శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న టాటా ఎస్ ట్రాలీ వాహనం ఎడమ టైరు బ్లాస్ట్ అయి కుడి పక్కకు బోల్తా పడ్డది. వెనుకాల




వస్తున్న టీఎస్07 జీఎల్ 3366 ఇన్నోవా కారు ను డ్రైవర్ క్రిస్ పాస్ మెల్లిగా ఆపుకున్నాడు. అదే సమయంలో ప్రొద్దుటూరు నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తున్న ఎన్ ఎల్ 01 బీ2941 నెంబరు అమల ట్రావెల్స్ బస్సు వెనుకాల నుంచి వచ్చి ఆగి ఉన్న కారుకు పక్క నుంచి ఢీ కొట్టింది . ఈ సంఘటన తో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు కేకలు వేశారు. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు . కారు ఎడమ పక్క భాగం డ్యామేజ్ అయింది. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




## గంజాయి, డ్రగ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

కూకట్‌పల్లి, మే 26 (ప్రభాత ఉదయం) భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర నాయకుడు ఆనగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా నాయకుడు శ్రీకాంత్, మండల కార్యదర్శి చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత నిర్ణీత లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన వారని, కాగా నేడు గంజాయికి బానిసలుగా మారుతున్నారని, దేశవ్యాప్తంగా ఆల్కహాల్ తరవాత ఎక్కువ మంది గంజాయికి వ్యసనపరులుగా మారుతున్నారని, అందులో ముఖ్యంగా యువత ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఎంటో తెలియని స్థితిలో తల్లిదండ్రులు కొట్టు మిట్టాడుతున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ గంజాయి విక్రయదారులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయితో పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండటం మరింత కలవరపాటుకు గురిచేస్తోందని, భావితరం గంజాయి ఊబిలో కూరుకుపోతోందని తెలియజేశారు. తొలుత ఆ మత్తుకోసం, అనంతరం దాని ద్వారా ధనం సంపాదించడానికి అడ్డదారులు తొక్కుతూ నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటటూ తల్లిదండ్రులకు తీరని శోఖాన్ని మిగులుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడంలో ఉపేక్షించక మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీమాన్ ఉపాధ్యక్షులు మల్లేష్, నరేష్ సహాయ కార్యదర్శి వంశీ, అభి, రాజు కోశాధికారి బన్నీ కమిటీ సభ్యులు టైని, సాయి సాగర్, అనిల్ సాయికుమార్, మురళీ, లక్ష్మణ్, రాజేందర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వైపు హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజల మొగ్గు

### బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 26(ప్రభాత ఉదయం) మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని హిమాచల్ ప్రదేశ్ లో ప్రజలు కోరుకుంటున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం ప్రేమ్ కుమార్ దుమాల్ తో బొక్క బాల్ రెడ్డి , మహిపాల్ రెడ్డి లు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. అమీర్పూర్ లో బిజెపి పూర్వ కార్యకర్తల సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రేమ్ కుమార్ దుమాల్, కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అమీర్పూర్ ఎన్నికల భాగంగా బిజెపి పూర్వ కార్యకర్తలని పేరుపేరునా పలకరిస్తూ ఎన్నో సంవత్సరాల నుంచి బిజెపికి సేవ చేస్తున్నారు. మీరు మీ కుటుంబ సభ్యులందరూ బిజెపి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకులు రంజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.



హిమాచల్ అమీర్పూర్లో బిజెపి అభ్యర్థి అనురాగ్ ఠాకూర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి



హిమాచల్ ప్రదేశ్ మాజీ సీఎం, బిజెపి ఎంపీ అభ్యర్థి అనురాగ్ ఠాగూర్ తండ్రి ప్రేమ్ కుమార్ ను సన్మానిస్తున్న బొక్క బాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి

# జూ జంతు కళకు జనం కళ తోడైంది







## ఆదివారం ఒక్క రోజే 32 వేల మంది జంతు ప్రదర్శనశాల సందర్శన

## ఆకట్టుకున్న నిషాచర,రాత్రించర జీవులు

## జిరాఫి మొదలు సింహం వరకు

## రమ్మని పిలిచిన పెద్ద పులులు

## ఈ ఏడాది గరిష్ట సందర్శకుల సంఖ్యగా నమోదు..

## సిబ్బంది పనితీరు బేషూ అన్న ఇంచార్జి డైరెక్టర్, క్యూరేటర్ సునీల్ ఎస్. హిరెమంత్

హైదరాబాద్,మే 26(ప్రభాత ఉదయం):జూపార్కులో జంతు కళకు జనం కళ తోడైంది.కిక్కరిసిన సందర్శకులతో కిటకిటలాడింది.ఇటీవలీ కాలం వరకు దంచికొట్టిన ఎండలు తగ్గడం, వేసవి సెలవులు ముగుస్తుండడంతో పాటు వారాంతపు సెలవు కలసి రావాడంతో ప్రజలు కుటుంబ సమేతంగా వైల్డ్ లైఫ్ విజ్ఞానాన్ని సమూపార్జించుకోవడానికి కేటాయించారని చెప్పాల్సిందే.నగర వాసులతో పాటు చుట్టుప్రక్కల జిల్లాలకు చెందిన జనం వన్యప్రాణులను తిలకించేందుకు క్యూ కట్టారు.దాంతో ఈ వేసవిలో ఆదివారం 30361 మంది జూపార్కును తిలకించగా,ఈ ఏడాది సందర్శకుల గరిష్ట సంఖ్య నమోదైంది.ఆకట్టుకున్న నిషాచర,రాత్రించర జీవులు..జూపార్కుకు తరలి వచ్చిన సందర్శకులను వన్యప్రాణులు తమదైన శైలిలో ఆకర్శించాయి.ముందుగా రాత్రించరజీవుల ప్రదర్శన శాలలోని నిషాచరాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.రాటేల్.ముళ్ళ పంది,దేవాంగపల్లి,జంగిల్ క్యాట్,గబ్బిలాలు,గుడ్లగూబలు అబ్బురపరిచాయి.ఇటీవల పూర్తిస్థాయిలో గ్లాస్ కేజులను అందుబాటులోకి తీసుకురావడంతో మరింత దగ్గరగా నిషాచారాలను సందర్శకులు తిలకించడం కనిపించింది.అక్కడి నుంచి నాలుగు అడుగులుముందుకు వేసిన సందర్శకులను సరీసృపాల జగత్తు గగ్గురోపోచినట్లు చేసింది.అనకొండను పోలిన భారీ కొండచిలువలు,పాముల జాతిలో రారాజు కింగ్ కోబ్రా(నాగరాజు),తాచు పాములు,కట్లపాము,రక్త పింజరలాంటి విషపూరిత పాములతోపాటు జేర్రిపోతు,పసిరిక పాము,స్యాండ్ బ్వా,నీరు కట్టి పాములు తదితర రకాల సరీసృపాలను ఆసక్తిగా సందర్శకులు తిలకించారు.అక్కడి నుంచి బయటకు వచ్చిన సందర్శకులను స్టార్ టార్టాయిస్,టార్టాయిస్,ఉడుము,గ్రీన్ ఇగ్వాన,ఊసరవెల్లి తదితర రాకల ప్రాకెడీ ప్రాణులు ఔరా అనిపించాయి.ఇక క్రోకడైల్ జోన్లో మగ్గర్,సాల్టువటర్,మంచినీటి



క్రోకడైలు సందర్శకులు ఆసక్తిగా వీక్షించారు.జిరాఫి మొదలు సింహం వరకు..క్రోకడైల్ జోన్ నుంచి ముందుకు వెళ్లిన సందర్శకులకు శిలాజ మ్యూజియం స్వాగతించింది.అక్కడ డైనోసారస్,ఇతర శిలాజాలను తలకించిన సందర్శకులు కొద్దిగా ముందుకు వెళ్లగానే డబ్బాల చర్మాకృతితో పొడవాటి మెడకలిగిన ప్రపంచంలో అత్యధికంగా సందర్శకులను ఆకట్టుకునే జిరాఫీని చూసిన పిల్లలు కేరింతలు కొట్టారు.ఆ ఎదురుగా నిల్గాజ్లు,సాంబార్ జింకలు,కొండ గోర్రెలు,కృష్ణ జింకలు,శ్వేతవర్ణ కృష్ణ జింకలను తిలకిస్తు,విహాగ వీక్షణకు సందర్శకులు మొగ్గు చూపడడం కనిపించింది.అనంతరం అడవికి రారాజు సింహం గాంఢ్రింపులు విన్న జనం అటుగా వెళ్లారు.వారి ఆ దారిలో సింహానికంటే ముందు ఎలుగుబంట్లు,సరాస్ క్రేన్,నిప్పుకోడి,రియా,ఈము పెద్ద పక్షులు కనిపించాయి.అలాగే రక్షణ కవచాల్లాంటి శరీరాకృతి కలిగిన అరుదైన ఖడ్గమృగం,భారీ ఖాయం కలిగిన నీటిగుర్రం కదలికలు తిలకిస్తూ సింహం మోట్ ఏరియాకు సందర్భులు చేరుకున్నారు.ఇక్కడ అక్కడి భారత సంతతికి చెందిన సింహాలతో పాటు ఆఫ్రికన్ లయన్స్ ప్రత్యేకంగా సందర్శకులను ఆకట్టుకున్నాయని చెప్పాల్సిందే.రామ్మని పిలిచిన పెద్ద పులులు..సింహాల మోట్ ఏరియాలో ఉన్న సందర్శకులు ముందుగా సాగగా హైనా,ఉల్ఫ్ గుట్టనక్కలు,అడవి కుక్కలతో పాటు ఓపెన్ మైదాన్ స్వేచ్ఛగా విహరిస్తున్న జింకలు అబ్బురపరిచాయి.ఇక అక్కడి నుంచి ఏనుగుల ఆవాసం వద్దకు వెళ్లిన సందర్శకుల తిరుగు ప్రయాణంలో పెద్దపులు రారమ్మనట్లు ఆకట్టుకున్నాయనే చెప్పాలి.జలకాలాడుతు తెల్లపులులు,రాజసం ఉట్టిపడే రాయల్ బెంగాల్ ఎల్లో టైగర్లు సందర్శకును పెద్దపులి పెద్దపులే అనేలా చేశాయి.అనంతరం ఫిషింగ్ క్యాట్,అడవి పిల్లుల వంటి పెద్ద పిల్లులను తిలకిస్తూ సమీపంలోని వనర జాతి ఆవాసాల వైపు అడుగులు వేశార వన్యప్రాణి ప్రియులు.వివిధ రకాల కోతుల కుప్పిగంతులు ఆనందంగా తలకింస్తూ కోతి జాతిలో అతి చిన్నదైన క్యాపుచిన్ మంకీ ప్రత్యేక వారెవ్వా అనిపించింది సందర్శకులను.సిబ్బంది పనితీరు బేషూ..క్యూరేటర్ సునీల్ ఎస్.హిరెమంత్ ఆదివారం జూపార్కును 30 వేల పైచిలుకు మంది సందర్శకులు తిలకించడానికి వచ్చిన ఏలాంటి ఇబ్బదులు తలెత్తకుండా అధికారులు,సిబ్బంది చేసిన పనితీరు పట్ల ఇంచార్జి డైరెక్టర్,క్యూరేటర్ సునీల్ ఎస్.హిరెమంత్ అభిందించారు.వేసవి సెలవులు ముగుస్తుండడంతోపాటు ఆదివారం కావడంతో సందర్శకుల సంఖ్య భాగా పెరుగుతుందని ముందుగానే గ్రహించిన కావలసిన అధనపు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.టికెట్ కౌంటర్ల సంఖ్య పెంచడంతో పాటు రక్షణ సిబ్బంది అప్రమత్తం చేసినట్లు తెలిపారు.వివిధ పాయింట్లతో సందర్శకులు ఇబ్బంది పడకుండా సిబ్బంది గైడ్ చేయించామన్నారు. మంచినీటిని అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన అధనపు సౌకర్యాల కల్పన అందుబాటులో ఉంచామన్నారు. అలాగే సఫారీ 3200 మందికి సందర్శకులు ప్రత్యేక వాహనాల్లో చుట్టి వచ్చారని, వారి సంఖ్య సాధారణ రోజులతో పోల్చితే రెండు నుంచి మూడు రెట్టు ఎక్కవగాఉ ఒడచ్చని తెలిపారు.












### పూర్వ విద్యార్థుల

## ఆత్మీయ సమ్మేళనం

షాద్ నగర్,మే26(ప్రభాత ఉదయం):రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల బూర్గుల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 పదవ తరగతి కలిసి చదువుకున్న విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత ఆదివారం ఎన్ ఎచ్44హొటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నాడు పాఠశాల్లో గడిపిన మధుర స్మృతులను జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషంగా గడిపారు ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యాసించి అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు.ఒకవేళ చేయకపోతే నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్బంగా అధ్యాపకులు శశదర్,సంతోష్ రాజకుమారి లు మాట్లాడుతూ...తమను పిలిపించి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఉపాధ్యాయ బృందానికి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.సాయంత్రం వరకు సందడిగా గడిపారు.ఇటీ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



వర్షానికి కూలిన చెట్టు

## గాలి వాన బీభత్సం

### కూలిన భారీ వృక్షాలు.. విరిగిన విద్యుత్ స్తంభాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 26(ప్రభాత ఉదయం)ప్రకృతి బీభత్సానికి గద్వాల నియోజకవర్గం అతలాకూతలం అయ్యింది. ఆదివారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా భారీ గాలి దుమారంతో కురిసిన వాన ప్రజలను ఇబ్బందుల్లో పడేసింది. గద్వాల నియోజకవర్గం గద్వాల, ధరూర్, కేటిదొడ్డి మండలాలో ఈదురు గాలులతో కూ డిన భారీ వర్షం కురిసింది. పలు చోట్ల చెట్లు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గద్వాల అయిజ ప్రధాన రహదారి పరుమాల స్టేజ్ వద్ద ఈదురుగాలులకు చెట్లు నేల కూలి రోడ్డు మీద పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. అదే విధంగా గద్వాల జూరాల డ్యాం ప్రధాన రహదారి శెట్టి ఆత్మకూరు శివారులో ఈదురుగాలులకు చెట్లు నెలకొరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దాంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సిబ్బంది లైన్లపై పడ్డ చెట్లకొమ్మలను తొలగించి, విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు.



విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు భీమన్న

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

గద్వాల(ఐజ ),మే26(ప్రభాత ఉదయం) ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన భీమన్న (46) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. వ్యవసాయ పొలంలోని బోరు మోటార్ కు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ ఆన్ చేస్తున్న క్రమంలో భీమన్నకు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈదురు గాలులకు ట్రాన్స్ ఫార్మర్ కు ఉన్న ఎయిర్ బ్రేక్ కాపర్ తెగిపడటం వల్ల ఈ షాక్ తగిలింది. మృతుడికి భార్య లత, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.